

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 212 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 28, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# బలైపోతున్న తెలంగాణ ?







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దినదినం గండంగా మారుతున్న ప్రజాజీవనంతో ప్రభుత్వాల పరిపాలనలు పరీక్షలుగా మారుతుండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని డాక్టర్ బరిగెల శివ వాక్యానించారు. 11 సంవత్సరాల రాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధి కన్నా తెలంగాణ నయవంచనకు గురి కావడమే ఎక్కువగా చూస్తున్నామన్నారు. 11 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి తెలంగాణ రాష్ట్రాన్ని పగబడుతున్నట్లు పాలిస్తుండడం ఒక రకంగా చెప్పాలంటే తెలంగాణ రాష్ట్రానికి శాపంల మరిందన్నారు. బిజెపి నేతలు వ్యక్తిగత అభివృద్ధిపై పెట్టిన దృష్టి రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం పెట్టడం లేదని తెలంగాణలో హీరో ఇజం ప్రదర్శిస్తున్న నేతలంతా ఢిల్లీలో పిల్లి కూనల్లాగా చేతులు ముడుచుకుంటున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలన్న కేంద్రం నుండి కావలసిన నిధులు రాష్ట్రానికి రావాలన్నారు. 11 సంవత్సరాలుగా కేంద్రం నుండి తెలంగాణకు వచ్చిన నిధుల కన్నా తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి

- మిగతా 2లో..








బందీఖానాలో బంధించబడి బలైపోతుంది.?

రాజకీయ ఆధిపత్యం పోరులో ఆగమవుతుంది

పార్టీల జెండాలు మోసినోళ్ల జాడెక్కడ

అధికారుల తీరు పట్ల సర్వత్ర విమర్శలు.

ప్రభుత్వాలు మేలు చేస్తే మేలు...ఫీడ్ చేస్తే కీడు...

బిజెపి నేతల పలుకుబడి పగబడుతుంది.

బీఆర్ఎస్ నేతలు ప్రజాపాలనకు అడ్డంకులు సృష్టిస్తున్నారు.

కాంగ్రెస్ నేతలు సంపాదనకు మారిగారు


ప్రభుత్వాస్తులు తరిగిపోతున్నాయి

ప్రభుత్వ భూములు అంతరించిపోతున్నాయి

ప్రభుత్వ పాలనలకు పసవుందా....

ప్రతిపక్షనేతల మాటలలో నిజముందా.....?

డాక్టర్ బరిగెల శివ




## హుస్నాబాద్‌లో.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి

ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు

ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి




హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. - సిద్దిపేట,జూన్27(జై భీమ్ న్యూస్)

7

## లడ్డూ కల్తీపై సిట్ నివేదిక

సుప్రీంకు అందించనట్లు సమాచారం

**అమరావతి,జూన్27(జై భీమ్ న్యూస్):**

తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక అందించింది. రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు ఈ నివేదికను సిట్ అధికారులు అందించినట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా కేసు దర్యాప్తు పురోగతి, ఇప్పటివరకు దర్యాప్తులో తేలిన విషయాలతో నివేదిక అందించారని సమాచారం. అయితే, ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు దర్యాప్తులో బయటపడిన అంశాలు, స్థానిక కోర్టు నుండి హైకోర్టు వరకు కూడా నిందితులు దాఖలు చేసిన పిటిషన్లు, వాటిపైన జరుగుతున్న విచారణ, వాటి పురోగతి తదితర అంశాలను నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కాగా, తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో నిజానిజాలను తేల్చేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటైంది. కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో నలుగురు కీలక నిందితులను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. ఒక్క టీటీడీకే కాకుండా.. ఇతర దేవాలయాలకు కూడా నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో తేలింది. టీటీడీ నుంచే నిందితులు దాదాపు 240 కోట్ల వరకు లబ్ది పొందారని వార్తలు వినిపించాయి. నకిలీ నెయ్యి తయారీ, సరఫరాలో భోలేబాబా డైరీదే కీలక పాత్ర అని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా

హైదరాబాద్,జూన్27(జై భీమ్ న్యూస్): కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఊరట

జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ తొందపాటు చర్యలు వద్దని హైకోర్టు ఆదేశం

6



## ఒకే కుటుంబంలో ఆరుగురి హత్య కేసు

హంతకుడు అప్పలరాజుకు మరణశిక్ష విధింపు




విశాఖపట్నంలో సంచలనం రేకెత్తించిన ఆరు హత్యల కేసులో ఎట్టకేలకు సెన్సషనల్ తీర్పు వెలువరించింది. 2021 ఏప్రిల్ 15వ తేదీన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జుత్తాడ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురుని అప్పలరాజు అనే వ్యక్తి అతి దారుణంగా నరికి చంపాడు.. పాత పగలు, కుటుంబ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ ఘటన అప్పట్లో సంచలనంగా మారింది.. అయితే, నాలుగేళ్ల తర్వాత నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది విశాఖ సెషన్స్ కోర్టు.. నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధించడంతో మృతుల కుటుంబ సభ్యులు ఎట్టకేలకు న్యాయం దక్కిందని తెలిపారు.. విశాఖపట్టణం,జూన్27(జై భీమ్ న్యూస్)

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# బలైపోతున్న తెలంగాణ ?

మొదటి పేజీ తరువాయి

సమకూరుస్తున్న నిధులు వెలకట్టలేనివన్నారు.బంగారు తెలంగాణ పేరుమీద బడా మోసం జరిగిందని ప్రజలు భావిస్తున్న తరుణంలోనే ప్రజా పాలన పేరు మీద ప్రభుత్వ ఆస్తుల దోపిడి జరుగుతుందని ప్రజలు గంటపదంగా మొత్తుకుంటున్నారన్నారు. అంతరించిపోతున్న రాజకీయ విలువలకు జీవం పోయాల్సిన ప్రభుత్వ నాయకులు ప్రతిపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న బిజెపి నాయకులు అంతా ఏకమై ప్రజలకు మేలు చేయాల్సిన సందర్భాలలో ఒకరిపై ఒకరు పగలు పెంచుకొని ప్రతికారాలు పెంచుకొని కేసుల మీద కేసులు పెట్టుకుంటూ ప్రభుత్వాల పాలనను భ్రష్టు పట్టిస్తున్నారు.పార్టీల జండాలు మోస్తున్న కార్యకర్తల జాడెక్కడ అంటూ సామాన్యులు తీవ్రమైన కోపంలో ఉన్నారన్నారు.ప్రభుత్వాలు ఏర్పడితే బ్రతుకులు మారిపోతాయేమోనని ఎంతగానో కష్టపడ్డ నిజమైన కార్యకర్తలు కేసుల పాలు అవుతూ జీవితాలు చాలిస్తున్నారన్నారు.ప్రభుత్వంలో ఉన్న నాయకులైన ప్రతిపక్షంలో ఉన్న నాయకులైన కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న నాయకులైన నిజమైన కార్యకర్తలకు మేలు చేయడంలో ఎంతో దూరాన ఉన్నారన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఆస్తుల దోపిడీ నీళ్ల దోపిడీ ఉద్యోగ దోపిడీ సరిహద్దుల దోపిడీ కొనసాగిందని కొట్లాడి ప్రాణత్యాగాలు చేసుకుని తెచ్చుకున్న తెలంగాణ కాస్త నామరూపం లేకుండా పోతుందన్నారు.విజన్ తెలంగాణ పేరు మీద కాస్తయినా ఉపయోగం జరుగుతుందని భావిస్తున్న తరుణంలోనే ప్రజా పాలనకు అడ్డంకులు సృష్టించబడుతూ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.అదే అదునుగా ప్రతిపక్షాలపై ప్రభుత్వాలు అక్రమ కేసులు పెడుతున్నాయని తీవ్రమైన పోరాటాలు చేస్తున్నారన్నారు.అప్పుడే 18 నెలల పాలనపై 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనను సరిపోల్చుకుంటూ ప్రజల మనోభావాలను పరిశీలించడంలో, తెలుసుకోవడంలో ప్రభుత్వం తనముకలైపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సాహసం ఎంతో గొప్పదైనప్పటికిని కాంగ్రెస్ నేతలు సీఎం పరిపాలనకు వ్యతిరేక పనులను,వ్యతిరేక కార్యక్రమాలను,ప్రజా వ్యతిరేక విధానాలను,అక్రమ ఆస్తుల సంపాదనను అవినీతిపరులను అంటిపెట్టుకొని జీవిస్తుండడాలను కొనసాగిస్తున్నారని వల్ల వాటి భారం అంతా తెలంగాణ సీఎంపై పడుతుండడం ఊహించలేకపోతున్నారన్నారుతెలంగాణ ఆస్తులు తరిగిపోతుంటుండగా తెలంగాణ సంపద వక్రమార్గంలో దోచుకోబడుతుందన్నారు.కాంగ్రెస్ నేతలు అంతా సంపాదనకు మరిగారని తెలంగాణ ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.ఎక్కువ శాతం నాయకులు ప్రజా పాలనకు విరుద్ధమైన పనులను ప్రేరేపిస్తున్నారని, పెంచి పోషిస్తున్నారని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.11 ఏళ్లుగా ప్రజలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని ప్రజల విశ్వాసానికి దీటుగా ప్రభుత్వాలు పనిచేయడంలో ఎక్కడ లేని లోపాలు కనిపిస్తున్నాయన్నారు.ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి కష్టాన్ని నమ్ముకొని పాలిస్తుంటే నాయకులంతా సంపాదన నమ్ముకొని హైదరాబాద్ చుట్టూ తిరుగుతున్నారన్నారు.ఎక్కువ శాతం నాయకులు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో బినామీ దారులను టెండర్దారులుగా పెంచి పోషిస్తూ ఆస్తుల సంపాదనలో లీనమైపోయి ప్రజాసేవకు విఘాతం కలిగిస్తున్నారన్నారు.గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకుందని ప్రజలను బలంగా నమ్మిస్తున్న ప్రభుత్వాలు ఎక్కడలేని అప్పులు చేశాయని తీవ్రంగా విమర్శిస్తూ గణాంకాలతో సహా వెల్లడిస్తున్నప్పుడు 18 నెలల్లో ఇంచుమించు 2 లక్షలకు పైన అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం జవాబుదారీతనాన్ని తెలుపుతుందో ప్రభుత్వానికి వదిలేయాలన్నారు.ఏ ప్రభుత్వంలోనైనా నాయకులు చేసే మంచి మాత్రమే నిలిచిపోతుంది గానీ నాయకులు చేసే చెడు సమాజాన్ని వెనక్కి నెడుతుందన్నారు.రాజకీయ నాయకులు ఒకరిపై మరొకరు పగలు పెంచుకోవడం పగలు పట్టుకుంటూ పోరాటాలు చేసుకుంటుండడం దాని ప్రభావం ప్రజలకు రుద్దుకుంటుందన్న సంగతిని మర్చిపోతున్నారన్నారు.రాజకీయ జీవితం అన్నాక ప్రభుత్వమైనా ప్రతిపక్షమైన పరిపాలనలో పోటీతత్వం పెరగాలి గాని పగలతో రెచ్చగొట్టుడుతనంలో, కక్షలలో పోటీ తత్వాన్ని పెంచుకుంటున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి అనుకూగా మేలుకరంగా సహకరించడం మాత్రమే ఉద్యోగ ధర్మంల భావిస్తున్నారు తప్ప రాజ్యాంగానికి లోబడి ఉద్యోగ ధర్మానికి లోబడి చట్టాలకు లోబడి న్యాయస్థానాలకు లోబడి విధులు నిర్వహించాలనే ఆలోచన ఎప్పుడో మర్చిపోయారన్నారు.నాయకులు కొనసాగించుకుంటున్న పగలలో అధికారులంతా భాగస్వాములు అవుతున్నారన్నారు.సిగ్గుమాలిన తనమేమిటంటే దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఒక్కరిని అరెస్టు చేయడానికి వందల మంది పోలీసులు గుమికూడి వెళు తుండడం చెప్పా పెట్టకుండా అక్రమంగా అరెస్టు చేస్తుండడం వేళల్లో చూస్తున్నామన్నారు.అన్ని పార్టీలలో ఆగం అవుతున్నది మాత్రం సామాన్య కార్యకర్త లేనన్న సంగతిని ఎవ్వరం మర్చిపోవద్దన్నారు.నాయకులు అధికారంలోనికి రావడం కోసం కార్యకర్తలను జెండాలు మోయమంటారు చివరకు జాడిచ్చి తంతారంటూ తీవ్రంగా హెచ్చరించారు.చాలాచోట్ల కష్టపడ్డ కార్యకర్తలు అన్ని పార్టీలలో కాలగర్భంలో కలిసిపోతున్నారని తద్వారా వాళ్ల కుటుంబాలు నామరూపం లేకుండా పోతుండడం నేటి సమాజంలో ఎక్కువ చోట్ల చూస్తున్నామన్నారు.కనీస జీవనానికి నోచుకోలేని నిజమైన కార్యకర్తల పట్ల ప్రభుత్వాల చిత్తశుద్ధి ఎప్పుడో విడమరిచిందన్నారు.సంపద అంతా దోచుకున్నోళ్లకే దక్కుతుండగా అభివృద్ధి పేరుకు అన్నవాళ్ల అర్థం ఎటు మారిపోతుందో నాయకులే తెలు పాలన్నారు.అన్ని పార్టీలలోని నాయకులు ఆస్తుల సంపాదనలో భాగంగా సునాయసమైన మార్గాలను ఎంచుకుంటూ వందల వేల ఎకరాలను సంపాదిస్తుండడం వామ్మో రాజకీయ నాయకులు ఆస్తులు కుప్పలు కుప్పలుగా పెరిగిపోతుండడం రాజకీయ పదవులకే విలువ లేదన్నారు.సామాన్య రాజకీయ నేతల సాహసం కూడా చూడ చక్కని ఆస్తులను సంపాదిస్తుందన్నారు.రాజకీయాల్లో పెరిగిపోతున్న విమర్శల పట్ల ప్రజలజీవన విధానం పెను ప్రమాదంలో పడిపోతుందన్నారు.ఎన్నడూ లేని విధంగా వింత రాజకీయాలు ప్రబలిపోతుండడం వాటన్నిటిని అభివృద్ధి అని ప్రచారాలు చేసుకుంటుండడం సిగ్గుమాలినతనమన్నారు.పదవి కాంక్ష ముఖ్యమా ప్రజాక్షేమం ప్రాముఖ్యమ తేల్చుకొంటూ ప్రజలు సూటిగా అడుగుతున్నారన్నారు పరిపాలనలో పోటితత్వం ఉండాలిగానీ పదవుల్లో కాదంటూ హెచ్చరిస్తున్నారు.సమాజంలో ఎక్కడ చూసినా మొద్దు బారినతనం ప్రదర్శిస్తున్న వాళ్లను ఎవరూ మార్చలేరని వాళ్ళ వాళ్ళ మొద్దువారిన తనం భారీ ఎత్తున పెరిగిపోతుంది తప్ప తగ్గడం లేదన్నారు.కాలానుకూలంగా రాజకీయాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి రాజకీయ పదవికి అనుగుణంగా ఎవరైతే పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తారో అలాంటి నాయకులు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోగలరని కితాబిచ్చారు.టైం పాస్ కోసం రాజకీయాలు చేయడం ఆస్తుల సంపాదన కోసం రాజకీయాలు చేయడం పలుకువడిని పెంచుకోవడం కోసం రాజకీయాలు చేయడం నేటి దినాల్లో ఎక్కువైపోయిందన్నారు.అన్నిటికన్నా ప్రాముఖ్యంగా ప్రభుత్వ వ్యవస్థలు అవినీతి పాలై అక్రమ పాలై ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న తీరు ప్రజలు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.11 సంవత్సరాల రాజకీయ నాయకుల పాలనేమో గాని తెలంగాణ ఇంచుమించు తెలంగాణ నారాజులో ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రెండే రెండు వ్యవస్థను అత్యంత నిజాయితీగా పనిచేస్తున్నాయని అందులో ఒకటి విద్యా కమిషన్ మరొకటి ఉన్నత విద్యా మండలి కౌన్సిల్ కార్యాలయం అంటూ అభినందించారు.తెలంగాణ రాష్ట్రం ఊహించని అప్పులతో నిండిపోతూ బంధిఖానాలో బలైపోతున్నట్లుగా మారుతున్న తరుణంలో కష్టపడే నాయకుడు మాత్రమే తెలంగాణను కాపాడగలరని ఆ నాయకుడు ఎవరో తెలంగాణ ప్రజలు, ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు, మేధావులు, ఉద్యమకారులు, నిరుద్యోగులు, తేల్చుకోవాలన్నారు.

## ఒకే కుటుంబంలో ఆరుగురి హత్య కేసు

### హంతకుడు అప్పలరాజుకు మరణశిక్ష విధింపు

**విశాఖపట్టణం,జూన్27(జై భీమ్ న్యూస్):**

విశాఖపట్నంలో సంచలనం రేకెత్తించిన ఆరు హత్యల కేసులో ఎట్టకేలకు సెన్సేషనల్ తీర్పు వెలువరించింది. 2021 ఏప్రిల్ 15వ తేదీన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జుత్తాడ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురుని అప్పలరాజు అనే వ్యక్తి అతి దారుణంగా నరికి చంపాడు.. పాత పగలు, కుటుంబ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ ఘటన అప్పట్లో సంచలనంగా మారింది.. అయితే, నాలుగేళ్ల తర్వాత నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది విశాఖ సెషన్స్ కోర్టు.. నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధించడంతో మృతుల కుటుంబ సభ్యులు ఎట్టకేలకు న్యాయం దక్కిందని తెలిపారు.. ఒకే కుటుంబంలో ఆరుగురిని 2021లో హత్య చేశాడు బత్తిన అప్పలరాజు.. అప్పట్లో ఈ హత్యాకాండ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. నిందితుడు బత్తిన అప్పలరాజు.. బమ్మిడి రమణ కుటుంబానికి చెందిన ఆరుగురిని అత్యంత కిరాతకంగా నరికి చంపాడు. మరోవైపు, 2018లో తన కుమార్తెపై విజయ్.. లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, మత్తు మందు కలిపిన పానీయాలు ఇచ్చి ఆమెను మోసం చేశాడని.. అఘాయిత్యానికి పాల్పడ్డాడని.. అంతటితో ఆగకుండా వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేశాడంటూ అప్పలరాజు కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో, కేసు నమోదు చేసిన పోలీసులు విజయ్‌ను అరెస్టు చేశారు. కేసు విచారణ సాగుతోన్న సమయంలో.. తన కుమార్తె జీవితం నాశనం కావడానికి, ఊళ్లో తన పరువు పోవడానికి బమ్మిడి రమణ కుటుంబమే కారణమని రగిలిపోయిన అప్పల రాజు.. ఎలాగైనా ఆ కుటుంబంపై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నాడు.. ఈ క్రమంలో ఏప్రిల్ 15న విజయ్ అత్త అల్లు రమాదేవి, విజయ్ భార్య బొమ్మిడి ఉషారాణి, ఆమె ఇద్దరు పిల్లలు ఉదయనందన్, రిషితను కిరాతకంగా హత్య చేశాడు. విజయ్ మేనత్త నెక్కల్ల అరుణ, విజయ్ తండ్రి బమ్మిడి రమణ ఇలా వరుబెట్టి అందరినీ అత్యంత కిరాతకంగా హత్య చేశాడు..

## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

### ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్

**న్యూఢిల్లీ,జూన్27(జై భీమ్ న్యూస్):**

రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి కారణమయ్యాయి. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్ఎస్ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు.1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమ్జర్గ÷న్సీ గురించి ఆయన విమర్శలు చేశారు.

## 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు

### వీరి సమస్యలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శ

**సంగారెడ్డి,జూన్27(జై భీమ్ న్యూస్):**

ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శు క్రవారం హరీశ్‌రావును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ జీవితాలు దయనీయంగా మారాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడాలని వారు కోరారు. సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని మండపడ్డారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు. ఆటో కార్మికులు తమ ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని హరీశ్‌రావు అన్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో కార్మికులు తమ కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ మాట్లాడిందని గుర్తుచేశారు. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఆటో కార్మికులకు కేసీఆర్ అండగా ఉంటారని హరీశ్‌రావు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాది రూ.12 వేల చొప్పున రెండేళ్లుగా ఒక్కో ఆటో కార్మికుడికి బాకీపడిన రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



## పర్యాటక అభివృద్ధితో స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన

### పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

**అమరావతి,జూన్27(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధిని 20 శాతానికి తీసుకెళ్లి.. సీఎం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను నెరవేరుస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ రంగం ద్వారా యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. శుక్రవారం విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాంక్లేవ్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం పూర్తి నిరాదరణకు గురైందని విమర్శించారు. గత ప్రభుత్వ విషాద ఛాయలు మళ్లీ పునరావృతం కాకుండా చేస్తామని తెలిపారు. ఈ రంగంలో ఆకాశమే హద్దు - అవకాశాలు వదలొద్దు అన్న సీఎం సూచనలతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు అవకాశం ఉన్న రంగమన్నారు. 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీరం పర్యాటకాభివృద్ధికి అద్భుత అవకాశమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. 2029కి 25 మిలియన్ ఉద్యోగాలు సృష్టించాలని... 2.42 లక్షల కోట్లు పర్యాటకం ద్వారా దేశానికి వస్తోందని కేంద్ర పర్యాటకశాఖ కార్యదర్శి సుమన్ బిల్లా తెలిపారు. పర్యాటక రంగంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 75 కొత్త విమానాశ్రయాలు దేశంలో నిర్మితం అయ్యాయని.. ఇండిగో, టాటాల సంస్థలే 1000కి పైగా విమానాలు నడుపుతున్నాయని చెప్పారు. మనం ఇంకా 5 శాతంగానే పర్యాటకం ఉండడానికి కారణాలు ఏమిటన్నది విశ్లేషించుకోవాలని అన్నారు. దేశంలో 250 కోట్ల మంది ప్రయాణాలు చేస్తున్నారని.. అందులో 47 కోట్ల మంది హోటళ్లు, షాపింగ్ కోసం పర్యాటకానికి వస్తున్నారని చెప్పారు. ఈ సంఖ్య పెద్దదే అయినా ఇంకా పెంచుకోవాల్సి ఉందన్నారు. ర్యాటక ప్రాజెక్టు పెట్టాలంటే మన దేశంలో 56 లైసెన్సులు తీసుకోవాల్సి ఉంటోందని.. ప్రతీ లైసెన్సుకు 60 రోజుల సమయం పడుతోందన్నారు. సింగపూర్‌లో కేవలం 25 లైసెన్సులు రెండు వారాలు మాత్రమే పడుతోందని... లైసెన్సుల జారీ వేగం పెరగాలని అభిప్రాయపడ్డారు. ఏపీ పర్యాటక పాలసీ పెట్టుబడులను ఆకర్షించేలా ఉందని... రాష్ట్రానికి చాలా ప్రకృతి వనరులు ఉన్నాయన్నారు. తిరుపతి లాంటి చోట్ల 10 వేలకు పైగా బ్రాండెడ్ హోటల్ రూములు అవసరం ఉంటే ప్రస్తుతం ఇవి వెయ్యిలోపే ఉన్నాయని అన్నారు. కనీసం 3 - 4 రోజుల పాటు పర్యాటక ప్రాంతాల్లో ఉండేలా ఏర్పాట్లు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి లాంటి ప్రాంతాలు ఏపీలో చాలా ఉన్నాయని.. బౌద్ధ క్షేత్రాలు, ఎకో టూరిజం, బీచ్‌లు ఉన్నాయని, కోనసీమ, అరకు, పాపికొండలు లాంటి ప్రాంతాలను చాలా అభివృద్ధి చేయాల్సి ఉందని సుమన్ బిల్లా పేర్కొన్నారు.

## చంద్రబాబు విజినరీ లీడర్

### బిజెపి ఎంపి తేజస్వి సూర్య ప్రశంసలు

**విశాఖపట్నం,జూన్27(జై భీమ్ న్యూస్):**

యోగాంధ్ర కార్యక్రమంతో సరికొత్త రికార్డు సాధించామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాంధ్రలో పాల్గొని విజయవంతం చేశారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఉద్ఘాటించారు. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి సాధిస్తోందని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ కూటమి ప్రభంజనం సృష్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై బెంగళూరు సౌత్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్...బాబు విజనరీపై దేశ విదేశాల్లో ప్రశంసల జల్లు కురుస్తోందని కొనియాడారు. శుక్రవారం ఎంపీ తేజస్వి సూర్య విశాఖపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే కర్ణాటకలో కాంగ్రెస్‌ని సొంత ఎమ్మెల్యేలే విమర్శిస్తున్నారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఎద్దేవా చేశారు. 2026 తమిళనాడు ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026లో బీజేపీకి దక్షిణ భారత్‌లో ఒక గొప్ప సమయం రాబోతుందని ఆకాంక్షించారు. త్వరలో కేరళలో కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో అవినీతి, అరాచక పాలనను ఏపీ ప్రజలు చూశారని విమర్శించారు. అందుకే ఒక సమర్థవంతమైన, సుస్థిర కూటమికి అద్భుత మెజార్టీని ప్రజలు ఇచ్చారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పేర్కొన్నారు.

## సైనెడ్ హత్యలపై సంచలన తీర్పు

### నిందితులకు జీవిత కారాగార శిక్ష విధింపు

**విజయవాడ,జూన్27(జై భీమ్ న్యూస్):**

సైనేడ్ ఉపయోగించి పది హత్యలు చేసిన నిందితులకు విజయవాడ న్యాయస్థానం జీవిత కారాగార శిక్ష, జరిమానాలను విధించింది. 2019వ సంవత్సరంలో ఏలూరులో కాటి నాగరాజు అనుమానాస్పద మృతిపై 174 సీఆర్‌పీసీ కేసు నమోదైంది. అప్పటి ఏలూరు డీఎస్పీ దిలీప్ కిరణ్, ఏలూరు రూరల్ సీఐ అనుసూరి శ్రీనివాసరావులు ఈ కేసు దర్యాప్తు జరిపారు. నాగరాజుని సైనేడ్ ఉపయోగించి హత్య చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఏలూరుకు చెందిన వెల్లంకి సింహాద్రిని, విజయవాడకు చెందిన షేక్ అమీనుల్లా బాబులను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లో భాస్కర్‌ని కూడా సైనేడ్ ఇచ్చి చంపినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ విచారణలో మరో ఏడుగురిని కూడా సైనేడ్ ఇచ్చి హతమార్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితులు వెల్లంకి సింహాద్రి, షేక్ అమీనుల్లా బాబుపై నేరం రుజువు కావడంతో నిందితులకు జీవిత ఖైదుతో పాటు, ఒకొక్కరికి రూ. 25 వేలు జరిమానాను ఏడో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బందెల అబ్రహం విధించారు. అయితే ఈ విచారణలో 11 మంది సాక్షులను న్యాయస్థానం విచారించింది.

## సంపాదకీయం

# ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు !

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

**జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,జూన్27(జై భీమ్ న్యూస్):**

మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్పూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# జగన్నాథ రథయాత్ర సంబరం

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**
**తీరం వెంట సిసి కెమరాలతో పర్యవేక్షణ**



**పూరి,జూన్27(జై భీమ్ న్యూస్):**

ఒడిశాలోని పూరీలో జగన్నాథ రథయాత్ర అట్టహాసంగా, శోభాయమానంగా ప్రారంభమైంది. ఏటా ఆషాఢ మాసం శుక్ల పక్ష ద్వితీయ తిథి పర్వదినాన జగన్నాథుని రథయాత్రను చేపడతారు. ఈ విశ్వవ్యాప్త భారీ రథయాత్రను వీక్షించేందుకు ఇందులో పాల్గొనేందుకు దేశవిదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. పూరీనగర వీధులన్నీ జై జగన్నాథ్! అనే భక్తుల నినాదాలతో ప్రతిధ్వనించాయి. భారీ జనసందోహం రాకను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతం వెంబడి విస్తృత స్థాయిలో బలగాలను మోహరించింది. నగరాన్ని హై-సెక్యూరిటీ జోన్‌గా మార్చారు. ఎఐ ఆధారిత నిఘా, రియల్ టైమ్ టెక్నాలజీతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సుందరరథంపై కొలువుదీరిన జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలు గుండిచా ఆలయానికి ఊరేగింపుగా తరలివెళతారు. ఇక్కడ జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రలు వారం రోజుల పాటు సేదతీరతారు. ఆ తర్వాత బహుదా యాత్ర ద్వారా ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. కాగా, ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగం అత్యాధునిక భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసింది. పదివేలకు పైగా సిబ్బందిని తీరం వెంట మోహరించింది. కీలక ప్రాంతాలలో 275 కంటే ఎక్కువ ఎఐ ఆధారిత సిసి కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. భారీ జనసందోహం పాల్గొంటున్నందున్నఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా పోలీసులు ఎనిమిది కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సహా సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ స్నిపర్ల సాయంతో గ్రాండ్ రోడ్డు వెంబడి రక్షణ బాధ్యతలను చేపట్టారు. తీరప్రాంత భద్రతను కోస్ట్ గార్డ్, భారత నావికాదళం నిర్వహిస్తున్నాయి. భద్రతా కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పూరీలో తొలిసారిగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైబి ఖురానియా మాట్లాడుతూ, రియల్ టైమ్ పర్యవేక్షణ కోసం పట్టణం అంతటా, కోణార్క్‌కు వెళ్లే మార్గాల్లో 275 కి పైగా ఎఐ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు డ్రోన్లు, బాంబు స్క్వాడ్లు, యాంటీ-సాబోటేజ్ బృందాలు, డాగ్ స్క్వాడ్లు, మెరైన్ పోలీసులు కూడా విస్తృతమైన ఏర్పాట్లలో భాగమయ్యారు. ఉరుములు, ఈదురుగాలులు వీచే అవకాశమున్నందున, భారత వాతావరణ శాఖ పూరీతో సహా అనేక జిల్లాల్లో భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. కాగా, రథయాత్రకు ఒక రోజు ముందు వేలాది మంది భక్తులు 'నవయవ్వన దర్శనం' లో పాల్గొన్నారు. దేవతల కళ్లకు రంగులు వేసే 'నేత్రోత్సవం' వీక్షించగలిగారు. రహస్య మందిరంలో15 రోజుల పాటు దేవతలను ఉంచాక ఆచారం ప్రకారం జూన్ 11న భక్తులకు ఈ దర్శనం చేసుకునే అవకాశం లభించింది.

## అన్నపూర్ణ క్యాంటీన్.. బిఆర్ఎస్ పథకమా ?

**ఇప్పుడు ఇందిర పేరును పెట్టడంలో ఆంతర్యం**
**కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు**

**హైదరాబాద్,జూన్27(జై భీమ్ న్యూస్):**

ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో అన్న ఆలోచన మాని పేర్లను మార్చే పనిలో పాలకులు పడ్డారు. గతంలో ఎపిలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ జగన్ మార్చారు. కడను వైఎస్ఆర్‌గా మార్చారు. ఇప్పుడు తెలంగాణలో అవసరం లేకున్నా కొన్ని పేర్లు మార్చడంపై ప్రజలు ఛీదరించుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయం మేరకు, ఇవి ఇకపై 'ఇందిరా క్యాంటీన్లు'గా పిలుస్తారు. అన్నపూర్ణ అన్నది ఎంతోమంచి పేరు. దీనిని తొలగించి ఇందిర అని తగిలించడం బుద్ధి తక్కువ పని తప్ప మరోటి కాదు. ఇలా మర్చామని ఎవరూ కోరలేదు. కెబిఆర్ పార్క పేరును మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిని పట్టించుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి 'అన్నపూర్ణ' పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి. అప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు. ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల ఊరగాయను సమతుల్యంగా చేర్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇకపై ఈ కేంద్రాలను తాత్కాలిక షెడ్‌ల నుంచి శాశ్వత కట్టడాలుగా మార్చే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం చాలా కేంద్రాలు తుప్పుపట్టిన షెడ్‌ల్లో, శిథిలావస్థలో ఉన్న గదుల్లో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తీసుకుంది. అందులో పేర్కొన్న సూచనల ఆధారంగా పునః నిర్మాణ చర్యలు చేపట్టనున్నారు. భవిష్యత్తులో కొత్త క్యాంటీన్లను కూడా ప్రారంభించాలన్న ఆలోచనతో ఉంది. ఇప్పటివరకు ఈ అన్నపూర్ణ కేంద్రాల ద్వారా దాదాపు 10 కోట్ల భోజనాలు పేదలకు అందించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఆకలితో ఉన్న ప్రజలకు ఈ క్యాంటీన్లు పెద్ద ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు. అయితే హఠాత్తుగా పేరు మార్చాలన్న తీరు మాత్రం విమర్శలకు గురవుతోంది. ఇదో పనికిమాలిన చర్యగానే అందరూ ఖండించాలి.

## గుజరాత్ రథయాత్రలో అపశృతి

**జనసమూహం చూసి ఏనుగు బీభత్సం**
**జనం పరుగులతో తొక్కిసలాట**

**గాందీనగర్,జూన్27(జై భీమ్ న్యూస్):**

నేడు జగన్నాథుడి రథయాత్ర ప్రతి ఏటా ఆషాఢ శుద్ధ విదియ నాడు జరిగే రథయాత్రను దేశ వ్యాప్తంగా భక్తులు ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఇవాళ పలు ప్రధాన నగరాల్లో జగన్నాథుడి రథయాత్రకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో గుజరాత్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. గుజరాత్‌లోని గోల్‌వాడ వద్ద జగన్నాథుడి రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రథయాత్ర కోసం తీసుకొచ్చిన ఓ ఏనుగు జనసమూహాన్ని చూసి బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లింది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించు కునేందుకు ఎక్కడివారు అక్కడ పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆ ఏనుగును అదుపు చేశారు. తొక్కిసలాటలో గాయపడిన భక్తులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

## విమాన ప్రమాద బాధితులకు సాయం

**ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా**

**న్యూఢిల్లీ,జూన్27(జై భీమ్ న్యూస్):**

ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

## ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళితులకు అన్యాయం

**హైదరాబాద్,జూన్27(జై భీమ్ న్యూస్):**

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్ష ఆర్ఎస్పీ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. అంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింద్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా ? వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం పోలంపల్లిలోని తమ గుడిసె ముందు మాట్లాడారు. ఎస్సీ మాదిగ అయినందునే వివక్ష చూపి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి సృజనను కలిస్తే.. మంత్రి పీఏ ప్రొసీడింగ్ ఆపేయమని చెప్పారని, బీఆర్ఎస్ స్టేటస్‌లు ఎందుకు పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శి పేర్కొనడంతో వారు కంగుతిన్నారు. వాట్సాప్ స్టేటస్ పెట్టడం వల్లే మంత్రి పీఏకు ఫిర్యాదు వెళ్లిందని, అందుకే ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని ఆమె తెలిపినట్టు వారు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అర్హులందరికీ ఇందిరమ్మ ఇవ్వాలని చెప్తున్నారని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు ప్రశ్నించారు. ప్రొసీడింగ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

# కేయూ పాలకమండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధాన్ని అడ్డుకున్న అడ్డుకున్న పోలీసులు

**కేయుక్యాంపస్, (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవన్ ముందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కేయూ పాలక మండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధం కి యత్నం చేయగా కేయు పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ భూములను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి ఇవ్వకూడదని ఇప్పటికే యూనివర్సిటీ భూములు కబ్జాలకు గురైనయి అని విద్యార్థులు హాస్టల్ లో ఒక రూమ్ లో నలుగురు నుండి ఐదుగురు ఇబ్బంది పడుతూ ఉంటున్నారని వీరికి నూతన బిల్డింగు కట్టవలసి ఉంటుందని బీటెక్ గర్ల్స్ కాలేజీకి సొంత బిల్డింగ్ లేదని వారికి కొత్త బిల్డింగ్ కట్టాలని  రానున్న కాలంలో కొత్త కోర్సులు వస్తే నూతన బిల్డింగ్ కట్టవలసిన అవసరం ఉంటుందని ఇతర అవసరాల కోసము యూనివర్సిటీ భూమి కేటాయించితే మరి రానున్న కాలంలో యూనివర్సిటీ విద్యార్థుల కు కొత్త బిల్డింగులు



కట్టడానికి భూములు ఉండవని కాకతీయ యూనివర్సిటీ చట్టాల ప్రకారం యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ అవసరాలకు కేటాయించాలని చెపుతున్న ఈ పాలక మండలి సభ్యులు రాజకీయ నాయకుల అతీతంగా ఉంటూ ఇతర అవసరాల కొరకు కేటాయించడం సరైన చర్య కాదని తక్షణమే వారు 15 ఎకరాల భూమి కేటాయించిన ఆమోదాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల యూనివర్సిటీలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రాజేష్,వంశీ, కేశవ,అశోక్,రామ్, సూర్య, నరసింహా, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద నివారణ చర్యలు చేపట్టిన కురవి పోలీసులు



**కురవి, జై భీమ్ న్యూస్**

జాతీయ రహదారి పై కురవి లింగ్య తండా వద్ద  వర్షం పడినప్పుడల్లా రోడ్ నున్నగా ఉండి, వాహనాలు జారిపోయి ప్రమాదాలు జరుగుతుండటం తో ఈ విషయం పై జిల్లా  ఎస్పీ  సుధీర్ రాంనాథ్ కేకన్  ఐపీఎస్ ఆదేశాలు మేరకు  కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్  వరంగల్ కార్యాలయం లో  ఎన్ హెచ్ ఐ 365 మహబూబాద్ నుండి  మరిపెడ వెళ్లే రహదారి పై ప్రమాదాలు జరుగుతున్నాయని  అధికారులను కలసి వ్యక్తిగతం చేశాడు. కురవి పరిధిలో జాతీయ రహదారి పై జరిగిన ప్రమాదాలు, జాతీయ రహదారి పై రోడ్ ఎక్కడ ప్రమాదకరం గా మారింది  వంటి కారణాలు తెలిపి, ప్రమాద నివారణ నివారణ చర్యలు గురించి లేఖ ద్వారా తెల్పడం జరిగింది. స్పందించిన ఎన్.హెచ్.ఐ 365 అధికారులు తరుచు ప్రమాదం జరుగుతున్న ప్రదేశాలు సందర్శించి తాత్కాలిక మరమ్మత్తులు చేపివడం జరిగింది. 2 నెలల లో శాశ్వత మరమ్మతు చేస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగింది.

## ఆర్గనైజింగ్ క్రైమ్స్‌పై దృష్టి పెట్టండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**వరంగల్ జై, భీమ్ క్రైమ్ న్యూస్**

ఆర్గనైజింగ్ క్రైమ్స్ కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితి వదలొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని తొలి సారిగా సందర్శించారు. టాస్క్ ఫోర్స్ కార్యాలయమునకు  చేరుకున్న  సీపీకి టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మొదటగా టాస్క్ ఫోర్స్ కార్యాలయం  పరిసరాలను పరిశీలించిన అనంతరం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు.. ఇప్పటికి వరకు  ఎలాంటి నేరగాళ్ళ పట్టుకున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ ఆరా తీశారు.  ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టావ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలని. టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబందించి మూలలకు వెళ్ళి నేరస్తులను పట్టుకోవాలని,తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడుతామని నేరస్థులకు భయం కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసులపై నమ్మకం, గౌరవాన్ని  పెంపోందించాలని,అలాగే టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్  అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

**మహబూబాబాద్. జై భీమ్ న్యూస్**




మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలమ్మ గూడెం ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిలకు మహిళల భద్రత మరియు సైబర్ క్రైమ్స్ మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ రూరల్ ఎస్సై  దీపిక  పాల్గొని మాట్లాడుతూ  సమాజంలో మహిళల మీద జరుగుతున్న నేరాలకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు అదేవిధంగా మత్తు పదార్థాలు  ఉపయోగించడం వలన యువత తమ  జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆన్లైన్ బెట్టింగ్  యాప్ వల్ల డబ్బులు పోగొట్టుకొని  ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ  జాకీర్, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ రెడ్డి మరియు పాఠశాల హెడ్మాస్టర్, హాస్టల్ వార్డెన్ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## స్నాతకోత్సవం సన్నాహక సమావేశం



**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

23 వ స్నాతకోత్సవానికి దశ, దీశా నిర్దేశనం చేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, జూలై 7వ తేది (సోమవారం) జరుగు కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవానికి సంబందించిన ఏర్పాట్లను రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సమక్షంలో వివిధ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్ లతో కలిసి సమీక్షించారు, స్టీరింగ్ కమిటీ ఇందులో ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య టి .మనోహర్, ఆచార్య పి. వరలక్ష్మి, ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, ఆచార్య రాజేందర్ కట్ల ఉన్నారు, అదే విధంగా సెనెట్ మీటింగ్, ప్రోటోకాల్ కమిటీ లో కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, కో కన్వీనర్ గా డాక్టర్ జి.మంజుల, డైస్, ఇంటీరియర్, డెకరేషన్ కమిటీ కన్వీనర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, కో కన్వీనర్ గా ఆచార్య టి. సవిత జ్యోత్స్న,  గెస్ట్ సీటింగ్ కమిటీ లో  కన్వీనర్ గా ఆచార్య వై. నరసింహ రెడ్డి, కో కన్వీనర్ గా డాక్టర్ కే. అయిలయ్య, గోల్డ్ మెడల్ సీటింగ్ కమిటీ కన్వీనర్ గా ఆచార్య సి.జే. శ్రీలత, డాక్టర్ ఆర్. భారవి శర్మ, పిహెచ్ డి సీటింగ్ కమిటీలో ఆచార్య జి.షమిత, డాక్టర్ కే. మమత, హాస్పిటాలిటీ కమిటీ కన్వీనర్ గా ఆచార్య వై. వెంకయ్య, కో కన్వీనర్ గా డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్, ప్రెస్, పబ్లిక్ రిలేషన్స్ కమిటీ కన్వీనర్ గా ఆచార్య ఎం.ఇస్తారి, కో కన్వీనర్ గా డాక్టర్ డి.రమేష్, డ్రింకింగ్ వాటర్ కమిటీ  కన్వీనర్ గా ఆచార్య ఈసం నారాయణ, డాక్టర్ బి. లలిత కుమారి, ఎంట్రీ కమిటీ కన్వీనర్ గా డాక్టర్ పి. శ్రీనివాస్, కో కన్వీనర్ గా డాక్టర్ ఈ.హరికృష్ణ, పార్కింగ్ కమిటీ కన్వీనర్ గా ఆచార్య ఎన్. ప్రసాద్, కో కన్వీనర్ గా డాక్టర్ వి. రాము, గోల్డ్ మెడల్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ కన్వీనర్ గా ఆచార్య పి. శ్రీనివాస రావు, డాక్టర్ ఆర్. మేఘనరావు ఉనట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం వెల్లడించారు, వివిధ కమిటీ ల బాధ్యతలు, పనులను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల పవర్ పాయింట్ ద్వార వివరించారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరమేశ్వరి మాజీ మంత్రి ఎర్రబెల్లి

**వరంగల్ ది హన్స్ ఇండియా చీఫ్ బ్యూరో ఆడెపు మహేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు**


**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ ది హన్స్ ఇండియా చీఫ్ బ్యూరో ఆడెపు మహేందర్ మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.



## రాజ్యాంగమే సుప్రీం, పార్లమెంట్ కాదు: సీజేఐ బీఆర్ గవాయ్

**జై భీమ్ న్యూస్ డెస్క్ :**



భారతదేశంలో రాజ్యాంగం అత్యున్నతమైనది. ప్రజాస్వామ్యంలోని మూడు అంగాలు రాజ్యాంగం కింద పనిచేస్తాయని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బి.ఆర్. గవాయ్ బుధవారం అన్నారు. “కొందరు పార్లమెంటు అత్యున్నతమని అంటారు. కానీ, నా అభిప్రాయం ప్రకారం, రాజ్యాంగం అత్యున్నతమైనది.” గత నెలలో 52వ సిజెఐగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ గవాయ్, తూర్పు మహారాష్ట్రలోని తన స్వస్థలమైన అమరావతిలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలోని మూడు శాఖలైన కార్యనిర్వాహక, శాసనసభ మరియు న్యాయవ్యవస్థలలో ఏది అత్యున్నతమైనదో ఎల్లప్పుడూ చర్చ జరుగుతుంది. పార్లమెంటు అత్యున్నతమైనదని చాలామంది అంటున్నారు మరియు నమ్ముతారు. కానీ, నా అభిప్రాయం ప్రకారం, భారత రాజ్యాంగం అత్యున్నతమైనది. “ప్రజాస్వామ్యంలోని మూడు అంగాలు రాజ్యాంగం కింద పనిచేస్తాయి,” అని సిజెఐ అన్నారు. రాజ్యాంగంలోని ‘మూల నిర్మాణం’ సిద్ధాంతంపై సుప్రీంకోర్టు తీర్పును ఉటంకిస్తూ, రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని సిజెఐ గవాయ్ అన్నారు. అయితే, రాజ్యాంగం యొక్క అసలు నిర్మాణాన్ని అది మార్చదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు జారీ చేయడం ద్వారా న్యాయమూర్తులు స్వతంత్రులుగా మారరు. మనకు ఒక విధి ఉందని న్యాయమూర్తులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలు మరియు సూత్రాల సంరక్షకులం మనం. మనకు అధికారం మాత్రమే కాదు, మనపై ఒక విధి విధించబడుతుంది,” అని సిజెఐ అన్నారు. న్యాయమూర్తులు తమ తీర్పుల గురించి ప్రజలు చెప్పే లేదా భావించే దాని ద్వారా మార్గనిర్దేశం చేయబడకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి. ప్రజలు చెప్పేది మన నిర్ణయం తీసుకునే ప్రక్రియలో భాగం కాదని ఆయన అన్నారు. నేను ఎల్లప్పుడూ నా తీర్పులు మరియు రచనలు తమ కోసం మాట్లాడనివ్వను. రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కుల కోసం నేను ఎల్లప్పుడూ నిలబడతాను అని సిజెఐ అన్నారు. తన ప్రసంగంలో, ఆయన తన కొన్ని తీర్పులను ఉటంకించారు. ‘బుల్డోజర్ న్యాయం’కు వ్యతిరేకంగా తాను ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, ఆశ్రయం పొందే హక్కు అత్యున్నతమని ఆయన అన్నారు.

## భారత మాజీ ప్రధాన మంత్రి పి.వి. నరసింహ రావు 104 జయంతి

**విశ్వవిద్యాలయ పి.వి. నాలెడ్జ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ జి.కృష్ణయ్య**

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

భారత మాజీ ప్రధాన మంత్రి పి.వి. నరసింహ రావు 104 జయంతిని విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్సు విభాగ సెమినార్ హాల్ లో, జూలై 28వ తేది ఉదయం 11.00 గంటలకు నిర్వహిస్తునట్టు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిదిగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం విచేస్తారని, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకావాలని కోరుతూ,  విశ్వవిద్యాలయ పి.వి. నాలెడ్జ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ జి.కృష్ణయ్య ఒక ప్రకటనలో కోరారు.

## సమస్యలపై  స్పందించకుంటే 30న ధర్నా

**జూడాల ప్రకటన**

**హైదరాబాద్,జూన్27(జై భీమ్ న్యూస్):**

తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, బోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# రహదారుల భద్రతపై అధికారులు తనిఖీలు నిర్వహించాలి





**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రహదారుల భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్ అండ్ బి, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శు క్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రతపై రోడ్లు, భవనాలు, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో రద్దీ ప్రాంతాలు, ప్రమాదకర ప్రాంతాలు, క్రిటికల్ జంక్షన్స్ లను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కటాక్షపూర్ వద్ద నిర్మాణంలో జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు రేడియం తో కూడిన సైన్ బోర్డులు, బ్లీంకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆ జాబితాను అందజేయాలన్నారు. ప్రమాదాల నివారణకు మూతలు లేని, నిర్మాణ పనులు జరుగుతున్న చోట్ల, మ్యాన్ హెూల్స్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పలువురు అధికారులు సూచించిన అంశాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవేస్ ఈఈ మనోహర్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగును తిరిగి అప్పగించిన సుబేదారి పోలీసులు..



**హనుమకొండ, జై భీమ్ న్యూస్**

హనుమకొండలోని గోపాలపూర్ కి చెందిన అమ్మద్ యూసఫ్ అలీ ఈరోజు ఉదయం వ్యాపార నిమిత్తం హైదరాబాద్‌కి వెళ్లి తన పని ముగించుకొని తిరిగి ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి తన వెంట బ్యాగ్ తీసుకొని అందులో (సెలూన్ ) షాప్ కు సంబంధించిన విలువగల వస్తువులు పట్టుకుని కార్‌లో హనుమకొండకు బయలుదేరి వస్తుండగా ఈరోజు సాయంత్రం 6 గంటలకు నక్కలగుట్టలోని టీఎంసీ చేరుకోగానే తన వెంట తెచ్చుకున్న బ్యాగు కనిపించకపోయేసరికి వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ కి ఫిర్యాదు చేయగా సీసీ కెమెరాల సహాయంతో పోగొట్టుకున్న బ్యాగుని గుర్తించి బాధితుడికి అప్పగించడం జరిగింది.

## దామెర శశికాంత్‌కు ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా కారుణ్య నియామక ఉత్తర్వులు అందచేస్తున్న రిజిస్ట్రార్, వీసీ



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలో కుక్‌గా పని చేస్తూ జూలై 2024లో మరణించిన దామెర స్వామి కుమారుడు దామెర శశికాంత్ ను ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా నియమిస్తూ, కారుణ్య నియామక ఉత్తర్వులు ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అందచేసారు, దామెర శశికాంత్ కు విశ్వవిద్యాలయ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పోస్టింగ్ ఇచ్చారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు శశికాంత్ ను అబినందించారు.

## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన పాలకుర్తి పోలీసులు



**పాలకుర్తి, జై భీమ్ న్యూస్**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం పోలీస్ స్టేషన్లో సిఐ జానకి రామిరెడ్డి గఆధ్వర్యంలో పాలకుర్తి పరిధిలోని రౌడీషీటర్లకు ఈరోజు కౌన్సిలింగ్ నిర్వహించరు. ఈ సందర్భంగా సిఐ జానకిరామరెడ్డి మాట్లాడుతూ రౌడీ షీటర్లు అందరూ సత్రృవర్తన కలిగి ఉండాలని, భూమి సెటిల్మెంట్లు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనకూడదని ఇతర విషయాలలో రౌడీషీటర్లు సాధారణ ప్రజలను భయభ్రాంతులను గురిజేసి డబ్బులు గుంజడం లాంటివి చేస్తే కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని, సత్రృవర్తన కలిగి ఉన్నచో, విచారణ చేసి రౌడీ షీట్స్ తొలగించడం జరుగుతుందని అనవసర విషయాల్లో జోక్యం చేసుకోకూడదని సిఐ జానకిరామ్ రెడ్డి హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణ పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులతో సమీక్ష**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన చర్యలు సత్వరంగా అధికారులు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పలు శాఖల జిల్లా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా డెయిరీ భవన నిర్మాణం, పాల సేకరణ, డెయిరీ ద్వారా పాలు సరఫరా, మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఎమ్మెల్యే, కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులు సమన్వయంతో త్వరగా చర్యలు చేపట్టాలన్నారు. మిల్క్ సెంటర్ల ఏర్పాటు, రవాణా, సొసైటీ ఏర్పాటు, మార్కెటింగ్, చెల్లింపులు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల డీఆర్డీఓలు మేన శ్రీను, కౌసల్య దేవి, సహకార అధికారులు సంజీవ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కన్యాకుమారిలో కుండపోత వర్షం

**చెన్నై,జూన్27(జై భీమ్ న్యూస్):**

తమిళనాడు కన్యాకుమారి జిల్లాలో గురువారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. మీనాక్షిపురం రోడ్డు, కోట్టార్ రోడ్డు, అసంబు రోడ్డు తదితర రహదారులలో మోకాలి లోతున నీరు ప్రవహించింది. విద్యార్థులు గొడుగులు పట్టుకుని వెళ్లారు. సుశీంద్రం, అంజుగ్రామం, మయిలాడి, కొట్టారమ్ తదితర ప్రాంతాల్లోనూ చెదురుముదురుగా వర్షాలు కురిశాయి. కాళికేశం, గిరిప్పారై ప్రాంతాల్లో వరద పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేచ్చిపారై, పెరుంజాని, సిత్రారు జలాశయాల పరివాహక ప్రాంతాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. పేచ్చిపారై డ్యాంలో గురువారం ఉదయం నీటిమట్టం 44.21 అడుగులకు చేరింది. డ్యాంలో సెకనుకు 1285 ఘనపుటడుగుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి సెకను 753 ఘనపుటడుగుల చొప్పున దిగువకు వదులుతున్నారు. పెరుంజాని డ్యాంలోను నీటిమట్టం 69.45 అడుగులకు పెరిగింది. డ్యాంలోకి సెకనుకు 900 ఘనపుటడుగుల చొప్పున జలాలు ప్రవేశిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కాళికేశం, గిరిప్పారై, తడింగారోహణం ప్రాంతాల్లోని రబ్బరు తోటల్లో అడుగులోతున నీరు ప్రవహిస్తోంది. దీనితో రబ్బరు కోత పనులు ఆగిపోయాయి.

## గంట వ్యవదిలోనే ఆక్సిడెంట్ చేసిన నిందితుడిని పట్టుకున్న పస్రా పోలీసులు



**పస్రా, జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా పస్రా మండలం రామాలయం ముందు ఈరోజు జరిగిన రోడ్డు యాక్సిడెంట్ కేసును పస్రా పోలీసులు సిసి కెమెరాల సహాయంతో గంట వ్యవధిలోనే చేదించడం జరిగింది వివరాల్లోకెళ్తే ఈరోజు ఉదయం పస్రా నాగారం నుండి పసరా ఆటో అడ్డా వైపు వస్తున్న ఆటో రామాలయం ముందు ఉన్న మహిళను ఢీకొనగా మహిళ ఉదయం తెల్లవారుజామున అక్కడికక్కడే చనిపోవడం జరిగింది వెంటనే సమాచారం అందుకున్న పస్రా పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో యాక్సిడెంట్ జరిగిన ఆటోను గుర్తించి నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది సీసీ కెమెరాలను చెక్ చేసి నిందితుడిని కనిపెట్టిన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మిపతి, కానిస్టేబుల్స్ రతన్ సింగ్, మధును పస్రా ఎస్సై కమలాకర్ అభినందించారు.

## ప్రభుత్వ నిషేధిత గంజాయిని పట్టుకున్న దంతాలపల్లి ఎస్సై




**దంతాలపల్లి, జై భీమ్ న్యూస్**

దంతాలపల్లి మండలంలో శుక్రవారం కొంతమంది వ్యక్తులు వద్ద ఒక కేజీ 200 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు ప్రకటనలో తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఐదుగురుపై కేసు నమోదు చేసినట్టు తెలియజేశారు యువత గంజాయి లాంటి మత్తు పదార్థాల బారినపడి జీవితాలు ఆగం చేసుకోవద్దని ఎంజాయ్ డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు సేవించిన విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.

## కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలు కెళ్లాల్సిందే: కొండా

**హైదరాబాద్,జూన్27(జై భీమ్ న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలుకు వెళ్లాల్సిందేనని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నేరం తక్కువ చేసి చూడరాదన్నారు. ట్యాపింగ్ పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలన్నారు. 'ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపై గతంలోనూ నేను ఫిర్యాదు చేశాను' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు.

# ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య విద్య కళాశాలల్లో వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక





**రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**కాకతీయ మెడికల్ కళాశాల, పిఎంఎస్ఎస్ వై, జిఎంహెచ్, ప్రభుత్వ ఛాతి, క్షయ, ఎంజీఎం, సీకేఎం ఆసుపత్రులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డాక్టర్ సంగీత సత్యనారాయణ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి,నర్సంపేట,జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్ పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, హనుమకొండ వరంగల్ జిల్లాల్లోని అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కాకతీయ మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. కేఎంసిలోని హేమటాలజి విభాగాన్ని, వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేఎంసి లో ఉన్న ప్రధానమంత్రి స్వస్త్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్ వై ) ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యు లు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ సమీపంలోని ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆస్పత్రిని కమిషనర్ సందర్శించి అక్కడికి వస్తున్న పేషంట్స్, అందిస్తున్న ఓపి సేవలను గురించి ఏ విధంగా మెడికల్ వ్యర్థాలను ఎక్కడికి తరలిస్తున్నారు, ఎలా తరలిస్తున్నారనే వివరాలను సంబంధిత వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. వరంగల్ ఎంజీఎంతో పాటు సికేఎం ఆస్పత్రులను సందర్శించి వాటి వివరా లను, సమకూర్చాల్సిన సౌకర్యాలను గురించి వైద్యాధికా రులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. కాకతీయ మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయ నున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. వరంగల్ ఎంజీఎం, సికేఎం ఆస్పత్రుల్లోని ఓపి విభాగాలను సందర్శించి ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని, ఓపి నమోదు కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఈ ఔషధీ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ఎంజీ ఎం ఆసుపత్రిలో ఓపి సేవల విభాగంలో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంజీఎం, సీకేఎం ఆస్పత్రుల్లోని నియోనాటల్ వార్డులను సందర్శించి అక్కడున్న సౌకర్యాలను కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, కేఎంసి ఏడి రమేష్, ప్రసాద్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరి, సికేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీత, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడి చేసిన దుండగులు అరెస్ట్

**తాడ్వాయి, జై భీమ్ న్యూస్**



ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన చల్లగొండ శ్రీకాంత్ ఆంధ్రజ్యోతి పత్రికగా పనిచేస్తున్నాడు. ఈ నెల 24 తేదీన తన పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో నార్లపూర్ గ్రామానికి చెందిన తండాల శ్రీను. మొక్క శ్రీనివాస్ బొప్ప వినోద్ ఎనగంటి సాయి కృష్ణ సంకె శ్రావణ్ కలిసి దాడి చేయగా ఐదుగురు వ్యక్తులను తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం అరెస్టు చేసి నిందితులను కోర్టులో హాజరు పరచడం జరిగింది.

## గుడుంబా కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు



**కేసముద్రం, జై భీమ్ న్యూస్**

కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో అబ్కారి శాఖ ఆకస్మిక దాడులు నిర్వహించింది గుడుంబా విక్రయిస్తున్న రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది కల్తీ సారా ప్యాకెట్లు కలకలం రేపడం సంచలనంగా మారింది పలువురు మతిస్థిమితం కోల్పోయిన ఘటనలు వెలుగు చూసాయి దీంతో ఎక్సైజ్ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు మహబూబాబాద్ డిపి ఈ ఓ కిరణ్ ఆదేశాలతో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెనుగొండ గ్రామంలో శుక్రవారం ఉదయం వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా రైడ్స్ చేసినట్టు గూడూరు ఎక్సైజ్ బిక్షపతి తెలిపారు ఈ దాడులలో నాలుగు కేసులు నమోదు చేసి పదిమందిని అదుపులోకి తీసుకొని 40 లీటర్ల నాటుసారా 5 సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు పదిమందిని అదుపులోకి తీసుకొని కేసముద్రం తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ కే నాగయ్య ఎస్సై రజిత మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్ సిఐ నీరజ గూడూరు ఎస్ఐ రాజేశ్వరి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నిన్న జూరాల..నేడు మంజీర

**సర్కార్ అసమర్థతకు నిదర్శనం**

**మాజీమంత్రి కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,జూన్27(జై భీమ్ న్యూస్):**



జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆప్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఎ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్–బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.

## సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

**కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**హైదరాబాద్,జూన్27(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళు తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు. బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పోరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలివలేదని చెప్పుకొచ్చారు.చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. మంజీర డ్యాం అప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌ల్లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఊరట

**జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ**

**తొందపాటు చర్యలు వద్దని హైకోర్టు ఆదేశం**

**అమరావతి,జూన్27(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట లభించింది. గుంటూరు జిల్లా జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందటంతో నమోదైన కేసులో జగన్ క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇక, తదుపరి విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ సహా వైసీపీ నేతలు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ లు మీద ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. జగన్ ఈ కేసులో ఏ2గా ఉన్నారు. జగన్ తో పాటు కారులో ప్రయాణించిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి జగన్ పీఏ, మాజీ మంత్రి పేర్ని నాని, విడదల రజినిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఐదుగురు కూడా క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషనర్లపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని వచ్చే మంగళవారానికి తదుపరి విచారణ వాయిదా వేసింది. ఇక, పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కారు ప్రమాదం జరిగితే కారు డ్రైవర్ కాకుండా ప్రయాణికులకు ఏం సంబంధం అని హైకోర్టు ప్రశ్నించింది. పర్మిషన్ సందర్భంగా కొన్ని కండిషన్స్ పాటించాలని చెప్పినా.. జగన్ పాటించలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. చాలా జాగ్రత్తలు తీసుకున్నా కుంభ మేళాలో ప్రమాదం జరిగింది కదా? అని న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి ప్రయాణికులు ఎలా బాధ్యత వహిస్తారనీ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సింగయ్య మృతి కేసులో జగన్ పర్యటనకు ఇచ్చిన పర్మిషన్ నిబంధనలకు ఉల్లంఘించినట్టు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. విచారణలో పోలీసులు సేకరించిన ఆధారాలు కోర్టుకు అందజేయానికి సమయం కావాలని ప్రభుత్వం కోరింది. సింగయ్య ప్రమాదానికి గురైన సమయంలో అంబులెన్స్ కి, పోలీసులకు సమాచారం ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. ఘటన జరిగినపుడు ఒక కారుగా చెప్పిన పోలీసులు తర్వాత ఎస్పీ వచ్చిన తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు అని చెప్పి సెక్షన్లు మార్చినట్టు కోర్టుకు జగన్ న్యాయవాదులు తెలిపారు. కేవలం రాజకీయ కక్ష సాధింపుతో ఈ కేసు నమోదు చేశారనీ జగన్ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. జగన్ కు సరైన బందోబస్తు ఇవ్వటం లేదని ఈ అంశంపై దాఖలైన 2 పిటిషన్లు హైకోర్టులో విచారణ దశలో ఉన్నాయని జగన్ న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. జగన్ పర్యటనలో 3 కార్లు, 100 మందికి అనుమతి ఇస్తే వందల కార్లు, వేలమందితో పర్యటన జరిపారని ప్రభుత్వం కోర్టు దృష్టికి తెచ్చింది. జగన్ పర్యటనలో ముగ్గురు చనిపోయారని కానీ సింగయ్య మృతిపై మాత్రమే తాము కేసు నమోదు చేశామని కక్ష సాధింపు అయితే ముగ్గురు మృతికి సంబంధించి కేసు నమోదు చేసే వాళ్ళమని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది..



# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం





**అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి**

**ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు**

**ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి**

**సిద్దిపేట,జూన్27(జై భీమ్ న్యూస్):**

హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. ఇప్పుడు పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేస్తున్నారు..త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తాం. మీరు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము అంత అండగా ఉంటాం. రాష్ట్రాన్ని విడగొట్టి హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క వార్డు మెంబర్ కూడా లేరు. తెలంగాణ కోసం సోనియా గాంధీ అక్కడ పార్టీని త్యాగం చేశారు. హుస్నాబాద్‌లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేవి చాలా ఉన్నాయి. మేము అంతా అండగా ఉంటాం. వచ్చే ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్‌కి లక్ష ఓట్ల మెజారిటీ రావాలి. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి. బండి సంజయ్ హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్‌ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి అండగా ఉంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ లాంటివి ,ఇందిరమ్మ ఇళ్లు , ఎన్నికల కోసం బీఆర్ఎస్ హయాంలో వదిలేసిన ప్రతి పనిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ప్రాజెక్ట్‌లు ఉన్న జిల్లా ఇక్కడికి ఇన్‌చార్జి మంత్రిగా వచ్చానని తెలిపారు. తమ ప్రభుత్వానికి ఇబ్బంది అయిన నిన్నటి వరకు రూ.40 వేల కోట్లు రైతులకు ఇచ్చామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 'వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం. అధికారం కోల్పోయిన వారు మమ్మల్ని విమర్శిస్తే అర్థం లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం. ఎకరాకు లక్ష రూపాయల దిగుబడి వచ్చే పంట ఆయిల్ ఫామ్. కోతులకు వర్షాలకు నష్టం జరిగే పంట కాదు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదు అన్ని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి. ఆయిల్ ఫామ్ ఎకరాకు రూ.50 వేలు అంతర పంటలకు డబ్బులు ఇస్తున్నాం.ఆయిల్ ఫామ్‌కి దిగుబడి వచ్చేలా చేస్తాం. హార్టికల్చర్ పంటలు పండించండి.. మా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది. పొన్నం ప్రభాకర్ అందరిని శాసించే మంత్రి. పొన్నంకు కేంద్ర పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజ్, గౌరవెల్లి ప్రాజెక్ట్‌లు మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలు అడిగిన పనులు మూడేళ్లలో పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం బడుగు వర్గాలకు ఆదర్శంగా ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

**మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క**

**ములుగు,జూన్27(జై భీమ్ న్యూస్):**



ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్దిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

## ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం

**ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కాట్జ్ సంచలన ప్రకటన**

**టెల్అవీవ్,జూన్27(జై భీమ్ న్యూస్):**

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది. అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం. కానీ, అతను అత్యంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లిపోవడంతో మా కార్యాచరణకు అవకాశం లేకుండాపోయింది. ఆయన మాకు అందుబాటులో ఉండి ఉంటే.. బయటకు తెచ్చే వాళ్లం. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం' అని కాట్జ్ పేర్కొన్నారు.



## తిరుమలలో కళార్చన పేరుతో వసూళ్లు

**హైకోర్టు ఆదేశాలతో ప్రదర్శనకు అనుమతి**

**తిరుమల,జూన్27(జై భీమ్ న్యూస్):**

తిరుమలలో నృత్యకళాకారులతో అరంగేట్రం చేయిస్తామని చెప్పి ఓ నిర్వాహకుడు కళాకారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. ఈ ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలమేరకు.. తెలంగాణలోని ఖాజీపేటకు చెందిన అభిషేక్.. అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ, అన్నమయ్య సాహితీ కళా వికాసపరిషత్ పేరుతో ఓ సంస్థ నిర్వహిస్తున్నారు. దీని ద్వారా 'శ్రీ శ్రీనివాస కళార్చన' పేరుతో తిరుమలలోని స్థానిక ఆస్థాన మండపంలో కళాకారులచే నృత్యప్రదర్శన, అరంగేట్రం, కళాప్రదర్శనలు ఇప్పిస్తామని చెప్పి ఆసక్తి ఉన్న వారి నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.2వేల నుంచి రూ.5వేల వరకు వసూలు చేసి వారి నృత్యప్రదర్శనకు సమయం, తేదీ నిర్ణయించి.. ఓ లేఖ, గుర్తింపు కార్డు ఇచ్చాడు. ఈ ప్రదర్శనకు సంబంధించి ఈనెల 21న తితిదే హిందూధర్మప్రచార పరిషత్ వద్ద అనుమతి తీసుకున్నాడు. అయితే నిర్వాహకుడు అభిషేక్ కళాకారుల నుంచి నగదు వసూలు చేసినట్లు తితిదేకి ఫిర్యాదులు రావడంతో ఈ విషయాన్ని తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే ప్రదర్శనను నిలుపుదల చేయాలని అదనపు ఈవో ఆదేశాలతో తితిదే సదరు సంస్థకు ఇచ్చిన అనుమతిని నిలిపివేసింది. తితిదే నిర్ణయంపై నిర్వాహకుడు అభిషేక్ హైకోర్టును ఆశ్రయించాడు. కళాకారుల నుంచి నగదు వసూలు చేయడంతో సంస్థ అనుమతులను రద్దుచేశామని న్యాయస్థానానికి తితిదే తరఫు న్యాయవాదులు వివరించారు. అయితే, ముందస్తుగా నిర్ణయించిన కార్యక్రమం కావడంతో తితిదే సదరు సంస్థకు అనుమతి ఇవ్వాలని.. సంస్థ నిర్వాహకుడి అక్రమాలపై తితిదే విజిలెన్స్‌తో విచారణ జరిపి నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు తితిదే ఈనెల 27, 28 తేదీల్లో రోజుకు 600 మంది చొప్పున 1200 మందికి స్థానిక అస్థాన మండపంలో నృత్యప్రదర్శనకు అనుమతించింది. అయితే అనుమతించిన దానికంటే అధికంగా నృత్యకళాకారులకు ఆహ్వానం పంపింది. దీంతో వారందరూ తిరుమల ఆస్థాన మండపం వద్దకు చేరుకోగానే 600 మందినే అనుమతించి మిగిలిన వారిని బయట నిలిపివేశారు. వీరంతా ఆందోళన వ్యక్తం చేయడంతో అధికారుల ఆదేశాలతో మిగిలిన కళాకారులను ప్రదర్శనకు అనుమతించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం తగదు

**లబ్దిదారులకు ఇళ్ల పత్రాలు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి**

**మహబూబ్‌నగర్,జూన్27(జై భీమ్ న్యూస్):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఏ మాత్రం జాప్యం చేయొద్దని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా మక్తల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన ఆయన.. లబ్దిదారులు ఎంత త్వరగా పూర్తి చేసుకుంటే అంత త్వరగా అకౌంట్లలో డబ్బులు పడతాయని చెప్పారు. బిల్లులు రావు అనే భయంతో ఉండకూడదన్నారు. లబ్దిదారులు నిర్భయంగా ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. తన ఇళ్లు, ఆస్తులు అమ్మి అయినా సరే లబ్దిదారులకు డబ్బులు చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రులు జూరాలపై ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. జూరాలకు 2009లో 12 లక్షల క్యూసెక్కుల నీరు వదిలిన ఎవరికి నష్టం జరగలేదు. ఏ గ్రామం కూడా మునగలేదు. 2014-15లో రోప్ లు తెగిన ఎవరు మాట్లాడలేదు. ప్రస్తుతం 8 రోఫ్ లు తెగినవి 4 గేట్లు మరమ్మతులు చేశాం. ముందస్తు వరద కారణంగా ఇంకా మరో 4 మరమ్మతులకు ఆటంకం కలిగింది. జూరాల డ్యాం కట్టింది కాంగ్రెస్ పార్టీ. డ్యాంకు వెళ్ళే రోడ్డు కూడా వేసింది కాంగ్రెస్ పార్టీనే. 2017 లో 51 రోఫ్ లు మార్చినారు అప్పుడే ఏమి ప్రమాదం జరగలేదు. ఈ రోఫ్ లు మరమ్మతులు చేసుకోవడం నిరంతర పక్రియ. కాంగ్రెస్ పార్టీ హాయంలోనే అన్ని ప్రాజెక్టులు నిర్మించాం. కాంగ్రెస్ పార్టీ హాయంలో నిర్మించిన ప్రాజెక్టులు 400 సంవత్సరాలు అయినా కూడా ఇంకా భద్రతగానే ఉన్నాయి. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కుంగిపోయినా కూడా ఎవరు పట్టించుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లరు కుంగిపోయినా డ్యాంకు ఏమి కాలేదని కేసీఆర్ కేటీఆర్ అంటున్నారు 10 సంవత్సరాల నుంచి సంగబండ డ్యాంకి గేట్లకు గ్రీసు కూడా పెట్టలేదు. సంగంబండ 18 ఎండ్లనుంచి వెనక పడింది. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో అడ్డుగా ఉన్న బండను పగులగొట్టి పునరావాస బాధితులకు నష్టపరిహారం డబ్బులు ఇప్పించాం. నేను గెలిచిన 18 నెలలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం అని మంత్రి వాకిటి వ్యాఖ్యానించారు.

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన

**లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం**

**కోల్‌కతా,జూన్27(జై భీమ్ న్యూస్):**

మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయ మేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



# గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి

### రష్మిక కొత్త పాత్రలో మైసా మూవీ

'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్టర్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. 'ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి'..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. 'నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు. ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.

# ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగే పండగ




### కన్నప్పలో అదరొగొట్టేలా రుద్ర పాత్ర

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలఅయింది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా మోహన్ బాబు నిర్మించారు. మలయాళ స్టార్ మోహన్ లాల్, బాలీవుడ్ బడా స్టార్ అక్షయ్ కుమార్, రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించిన ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున రిలీజ్ చేయగా ప్రీమియర్స్ ను మంచి స్పందన రాబట్టింది. ముఖ్యంగా తమిళ నటుడు శరత్ కుమార్ ఈ సినిమాలో నాథనాథుడి క్యారక్టర్ లో గంబీరమైన వాయిస్ తో మెప్పించాడు. అలాగే కలెక్షన్ కింగ్ మోహన్ బాబు తనదైన డైలాగ్ డెలివరీతో అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ తో మహాదేవ శాస్త్రిగా జీవించేసాడు. హీరోయిన్ ప్రీతి ముకుందన్ ఛాలెంజింగ్ పాత్రలో ఒదిగిపోయింది. ఇక మరి ముఖ్యంగా చెప్పుకోవాల్సింది రెబల్ స్టార్ ప్రభాస్. సినిమాలో కీలకమైన 40 నిముషాల ఎపిసోడ్ ను ప్రభాస్ నిలబెట్టేసాడు. ప్రభాస్ డైలాగ్స్ విషయంలో రైటర్ పెన్నుకు పదును పెట్టాడు. ప్రభాస్ పెళ్లి డైలాగ్ కు థియేటర్స్ హోరెత్తాయి. ఇక శివయ్య కు తన కన్ను దానం చేసే సీన్ సినిమాకే హైలెట్ గా నిలిచింది. క్లైమాక్స్ లో తన అద్భుతమైన నటనతో మంచు విష్ణు ప్రేక్షకులతో కంటతడి పెట్టించాడు.




# భక్తిరసాన్ని ఈ తరానికి పంచిన కన్నప్ప

### నటీనటులంతా బాగా మెప్పించిన చిత్రం

మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా భారీ తారాగణంతో రూపొందిన...సినీ ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూసిన 'కన్నప్ప' చిత్రం ఎట్టకేలకు థియేటర్‌లో విడుదలైంది. అలనాటి కృష్ణంరాజు 'భక్తకన్నప్ప'కు విష్ణు 'కన్నప్ప'లో ఉన్న కొత్తదనం ఏమిటి... ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ తదితర నటీనటుల అతిథి పాత్రలు సినిమాకు ఎలాంటి అదనపు బలాన్ని ఇచ్చాయన్న ఆసక్తి ఆదినుంచి ప్రేక్షకుల్లో ఉంది. మహాకవి ధూర్జటి రాసిన కథ ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. అడవిలో ఓ చిన్న గూడెంలో పుట్టి పెరిగిన తిన్నడు (మంచు విష్ణు) చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో అన్నీ తానై పెంచుతాడు తండ్రి నాథనాథుడు (శరత్‌కుమార్). తిన్నడు తన చిన్ననాట జరిగిన ఓ సంఘటనతో నాస్తికుడిగా మారిపోతాడు. దేవుడు లేడని నమ్ముతుంటాడు. విలు విద్యలో తిరుగులేని తిన్నడు తానుండే గూడెంతోపాటు, చుట్టుపక్కల గూడేలకు ఏ ఆపద వచ్చినా ముందుంటాడు. ఆ గూడేల్లో అనాదిగా ఓ ఆనవాయితీ ఉంటుంది. ఆపద వచ్చిన ప్రతిసారీ అందరూ క్షేమంగా ఉండాలని అక్కడ వెలసిన అమ్మవారికి ఒకరిని బలి ఇస్తుంటారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి గూడెం నుంచి బహిష్కరణకి గురవుతాడు తిన్నడు. మనసిచ్చిన నెమలి (ప్రీతి ముకుందన్) అతని వెంట నడుస్తుంది. అలా నాస్తికుడిగా వెళ్లిన తిన్నడు, గొప్ప శివ భక్తుడిగా ఎలా మారిపోయాడు? తిన్నడు అలా మారిపోవడానికి కారకుడైన రుద్ర ఎవరు? తిన్నడు భక్తుడిగా మారిపోయాక తన శివయ్య కోసం ఏం త్యాగం చేశాడు? అతనికి భక్త కన్నప్పగా పేరు రావడం వెనక కథేమిటి? పార్వతీదేవి శ్రీకాళహస్తిలో జ్ఞాన ప్రసూనాంబికగా ఎలా వెలసింది?ఎవరి చూపు పడనీయకుండా వాయులింగాన్ని కాపాడుకుంటూ వస్తున్న మహాదేవశాస్త్రి (మోహన్‌బాబు)ఎవరు?తదితర విషయాల్ని హృద్యంగా చిత్రీకరించారు. నేటి తరానికి అర్థమయ్యే రీతిలో కన్నప్పను తెరకెక్కించారు. భక్త కన్నప్ప జీవిత కథ చాలామందికి తెలిసిందే. ఇదివరకే తెరకెక్కి, విజయాన్ని అందుకున్న గొప్ప కథ. భక్తి, భావోద్వేగాలే ఇందులో కీలకం. కన్నప్ప జీవితంలోని భక్తి సారాన్ని తెరపైకి తీసుకురావడంలో ఈ చిత్రం విజయవంత మైంది. ఈ తరాన్ని ఆకట్టుకునేలా బలమైన సాంకేతిక హంగులు, అడుగడుగునా ఆకర్షించే తారాగణంతో ఈ సినిమాని తీర్చిదిద్దారు. ప్రథమార్ధం సినిమా తిన్నడులోని వీరుడిని ఆవిష్కరించగా, ద్వితీయార్ధం అతనిలోని భక్తుడిని తెరపై చూపించింది. ముఖ్యంగా సెకండాఫ్ ఈ సినిమాని మరో స్థాయిలో నిలబెడుతూ, భక్త కన్నప్ప జీవితకథకి పూర్తిగా న్యాయం చేసింది. తిన్నడు బాల్యంతో అసలు కథ మొదలవుతుంది. చిన్నప్పటి తిన్నడుగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ తెరపై సందడి చేశారు. శ్రీకాళహస్తి పురాణాన్ని చెప్పే పాటలో మంచు విష్ణు కుమార్తెలు కనిపిస్తారు. గూడెంలో తిన్నడు జీవితం, అతని సాహసాలు, నెమలితో ప్రేమాయణం, మధ్యమధ్యలో పార్వతీ పరమేశ్వరుల ముచ్చట్లతో ప్రథమార్ధం సాగిపోతుంది. విరామానికి ముందు సన్నివేశాలు సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. తిన్నడుకీ, ద్వాపరయుగానికీ మధ్య సంబంధాన్ని ఆవిష్కరించే సన్నివేశాలు, కిరాతుడిగా మోహన్‌లాల్ పాత్ర పరిచయం ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. ద్వాపరయుగంలో తిన్నడు, కిరాతుడు ఎవరనే సన్నివేశాలు మొదలుకొని వాయులింగం చుట్టూ తిరిగే ఎపిసోడ్.. తిన్నడు, అతని తండ్రి నేపథ్యంలో వచ్చే భావోద్వేగ సన్నివేశాలు, తన తండ్రిని చంపిన శత్రువుపై తిన్నడు చేసిన యుద్ధం... ఇలా ప్రతిదీ ఆసక్తికరమే. ఇదంతా ఒక ఎత్తయితే, ప్రభాస్ వచ్చాక సినిమా మరో ఎత్తు. తిన్నడు భక్తుడిగా మారిపోయే కీలకమైన ఆ సన్నివేశాలు సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తాయి. ప్రభాస్‌కీ విష్ణుకీ మధ్య సంభాషణలు చాలా బాగుంటాయి. ప్రభాస్ ప్రశాంతంగా కనిపిస్తూనే రుద్ర పాత్రతో కట్టిపడేస్తాడు. విష్ణు కూడా లీనమై నటించారు. ఇక పతాక సన్నివేశాలు కథలోని అసలు సిసలు భక్తి కోణాన్ని ఆవిష్కరిస్తాయి. బలమైన తారాగణం ఉన్న ఈ సినిమాలో ప్రతి పాత్ర కీలకం కావడంతో ప్రతి ఒక్కరూ ఆయా పాత్రలపై బలమైన ప్రభావం చూపించారు. తిన్నడుగా తనలోని వీరత్వాన్ని చూపించిన మంచు విష్ణు.. భక్తుడిగా మారాక మరింత ఎమోషన్ పంచారు. ఆయన పలికిన సంభాషణలు, ప్రదర్శించిన హావభావాలు మెప్పిస్తాయి. పతాక సన్నివేశాల్లో ఆయన నటన గొప్ప భావోద్వేగాల్ని పండించింది. ప్రభాస్ రాకతో ఈ సినిమా మరోస్థాయికి వెళుతుంది.కేవలం సంభాషణలతోనే ఆయన విజిల్స్ కొట్టిస్తారు. రుద్ర పాత్ర ప్రభావం అలాంటిది. శివపార్వతుల్లా అక్షయ్ కుమార్, కాజల్ కనిపిస్తారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్ అతిథి పాత్రల్లా కాసేపే మెరిసినా సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తారు. శరత్‌కుమార్ పాత్ర, నటన ఆకట్టుకుంటుంది. ప్రీతి ముకుందన్ నెమలి పాత్రలో ఆమె అందంతోనూ కట్టిపడేస్తుంది. పాటలతో అందరి దృష్టినీ ఆకర్షించింది. ముఖేష్‌రుషి, మధుబాల, దేవరాజ్ తదితరులు గూడేల పెద్దలుగా కనిపిస్తారు. బ్రహ్మానందం చిన్న పాత్రలోనే కనిపిస్తారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ఛాయాగ్రాహకుడు షెల్డన్ చౌ విజువల్స్ మెప్పిస్తాయి. సింహభాగం సినిమాని న్యూజిలాండ్‌లో సహజమైన లొకేషన్లలో తీశారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు మెప్పిస్తాయి. పాటల్లోనూ సాహిత్యం బాగుంది. నిర్మాణం ఉన్నతంగా ఉంది. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ భక్తి ప్రధానమైన ఈ కథని చెప్పడంలో స్పష్టత ప్రదర్శించాడు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM